## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్న దృశ్యం

**కొమురవెల్లి, డిసెంబరు 8, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఐనాపూర్ గ్రామా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1996-97 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనంగా ఘనంగా నిర్వహించారు. 27 యేండ్ల తర్వాత ఒకే చోట ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు కలుసుకొని బాగోగులు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో గడిపిన చిన్ననాటి మధుర స్మృతులను, జ్ఞాపకాలను గుర్తు తెచ్చుకొని ఒకరిని ఒకరూ పలకరించుకున్నారు. విద్యా బుద్దులు నేర్పిన గురువులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కారించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, శ్రీరాములు, నర్సింలు, జనార్ధన్, విద్యార్థులు వెంకటరెడ్డి, జైన నరేష్, నాగరాజు, నరసింహ్మారెడ్డి, మల్లికార్జున్, వెంకట్‌రడెఢ్డి, స్వామి, రాజయ్య, శ్రీనివాస్, రవికాంత్, చంత్రం, రఘుపతి, సుధాకర్, మధు, నసియా అసిన్, పుష్పలత, వాసవి, పద్మ, స్వరూప, వనిత, శ్రీలత, సులోచన, చంద్రకళ, కనకలక్ష్మి, శోభ, సబియా తదతరులు పాల్గొన్నారు.

## అపూర్వ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న విద్యార్థులు

**సిద్దిపేట అర్బన్, డిసెంబరు 8, ప్రభాతవార్త :** సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని తడకపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2009-10లో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం ఒక్కటయ్యారు. నాటి జ్ఞాపకాలను, అక్షరాలు నేర్పిన పాఠశాలను వారెవ్వరూ మరిచిపోలేదు. భవిష్యత్‌కు బాటలు వేసిన పాఠశాలను తరగతి గదులను తీపి జ్ఞాపకాలను గుండెల్లో పదిలంగా దాచుకున్నారు. పాఠశాలలో చదివిన చిన్ననాటి జ్ఞాపకాలు, అల్లరి వేషాలు, తమాషాలు గుర్తుకు చేసుకున్నారు. విద్యా బుద్దులు నేర్పిన గురువులను ఘనంగా సత్కారించారు.

## మృతదేహాలను సందర్శించి.సీపీ డాక్టర్ అనురాధ



మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న పోలీసు అధికారులు

**గజ్వేల్ టౌన్, డిసెంబరు 8, ప్రభాతవార్త :** గజ్వేల్ సమీపంలో ఆదివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు కానిస్టేబుళ్ల మృతి చెందిన సంఘటన విషయం తెలుసుకున్న సీపీ డాక్టర్ అనురాధ వెంటనే గజ్వేల్ మార్చరీలో ఉన్న పరంధాములు, వెంకటేష్ మృతదేహాలను సందర్శించి నివాళులర్పించారు. రోడ్డు ప్రమాద సంఘటన విషయాన్ని పోలీసు అధికారుల ద్వారా అడిగి తెలుసుకొని బాధిత కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు. రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులైన పోలీసు కానిస్టేబుళ్ల మృతి చెందడం విపార్టుమెంట్‌కు తీరని లోటన్నారు. కాగా సీపీ అదేశాల మేరకు గజ్వేల్ ఇంచార్జి ఏసీపీ మధు, గజ్వేల్ సీఐ సైదా, పోలీసు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రవీందర్‌రెడ్డి గజ్వేల్ మార్చరిలో మృతదేహాలకు పుష్పగుచ్చాలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు. అంత్యక్రియల కోసం ప్రభుత్వం తరుపున రూ.60 వేలు కుటుంబీకులకు అందజేశారు. కాగా పరంధాములు స్వస్థలం పెద్దకోదూరు, వెంకటేష్ స్వస్థలం గాడిచెర్లపల్లిలో సిద్దిపేట ఏసీపీ మధు, త్రీ టౌన్ సీఐ విద్యాసాగర్, చిన్నకోదూరు, దౌల్తాబాద్ ఎస్ఐలు బాలకృష్ణ, శ్రీరామ్‌ప్రేమ్‌దీప్, రాయపోల్ పోలీసు సిబ్బంది బ్యాచ్ మెంటు మిత్రులు ప్రజాప్రతినిధులు, స్నేహితులు, ప్రజలు మృతదేహాలపై పుష్పగుచ్చాలు వేసి నివాళులర్పించారు.

## యూత్ కాంగ్రెస్ నాయకులను సన్మానించిన ఉజ్వల్‌రెడ్డి



యూత్ కాంగ్రెస్‌నాయకులను సన్మానిస్తున్న కాంగ్రెస్ నేత ఉజ్వల్‌రెడ్డి

**జహీరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** నూతనంగా ఎన్నికైన యూత్ కాంగ్రెస్ నాయకులను కాంగ్రెస్ పార్లమెంట్ నేత డాక్టర్ ఎస్ ఉజ్వల్‌రెడ్డి ఆదివారం పట్టణంలోని ఆదర్శనగర్‌లోని తన స్వగృహంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. జహీరాబాద్ అసెంబ్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా పట్లోళ్ల నాగిరెడ్డి, రారష్ట కార్యదర్శిగా హర్షవర్ధన్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులుగా వసిం, బబ్లూ నరేష్, జిల్లా ప్రధాన కార్యదర్శులుగా గోవర్ధన్‌రెడ్డి, జగదీశ్‌రెడ్డి, శివసాయి, అసెంబ్లి ప్రధాన కార్యదర్శులుగా మోయిన్, కార్తీక్, నియోజకవర్గంలోని కోహీర్, న్యాల్‌కల్, మొగుడంపల్లి, ఝరాసంగం మండలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ముజాహిల్, కిరణ్‌గౌడ్, సుభాష్, సునీల్, రాఘవేంద్రలు ఇటీవల ఎన్నికయ్యారు. యూత్ కాంగ్రెస్ బాద్యులుగా ఎన్నికైన వారిని సన్మానించి పార్టీ అభ్యున్నతికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఉజ్వల్‌రెడ్డి సూచించారు.

# నర్సాపూర్‌లో 10 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

**బియ్యం తరలిస్తున్న వాహనాన్ని పోలీస్ స్టేషన్ కు తరలింపు**



నర్సాపూర్‌లో అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలించిన వాహనాన్ని స్వాధీన పరచుకొని పోలీస్ స్టేషన్ లో ఉన్న వాహనం దృశ్యం

**నర్సాపూర్ డిసెంబరు 8. ప్రభాతవార్త.** పేదలకు అందించాల్సిన రేషన్ బియ్యాన్ని అక్రమంగా ఒక వాహనం లో తరలిస్తున్నట్లు నమ్మదగిన సమాచారం మేరకు నర్సాపూర్ రెవెన్యూ అధికారులు నర్సాపూర్ పట్టణంలో 10 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. ఈఘటన వివరాల్లోకి వెళితే... నర్సాపూర్ పట్టణంలోని పెద్దమ్మ కాలనీలో భువనగిరి ప్రాంతానికి చెందిన కొందరు వ్యాపారులు లబ్ధిదారుల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి ఇతర ప్రాంతాలకు తరలించి అధిక ధరలకు అమ్ముకుంటున్నారు. నర్సాపూర్ లో కొనుగోలు చేసిన రేషన్ బియ్యాన్ని తరలించేందుకు సిద్ధంగా ఉన్న సమయంలో స్థానికులు కొందరు రెవెన్యూ అధికారులకు సమాచారం అందించారు. సమాచారం తెలుసుకున్న రెవెన్యు అధికారులు తక్షణమే స్పందించి రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఫైజల్ సిబ్బందితో రేషన్ బియ్యాన్ని తరలించేందుకు సిద్ధంగా ఉన్నావాహనం వద్దకు చేరుకొని వాహనాన్ని అదుపులో తీసుకొని పరిశీలించి వాహనంలో ఉన్న 10 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీన పరుచుకున్నారు. అనంతరం పంచనామ నిర్వహించి రేషన్ బియ్యం తరలిస్తున్న వాహనాన్ని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ విషయమై మండల తహాశీల్దార్ శ్రీనివాస్ ను వివరణ కోరగా నర్సాపూర్ పట్టణంలోని పెద్దమ్మ కాలనీలో రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నట్లు సమాచారం అందగానే రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ ఫైజల్ సంఘటన స్థలానికి పంపించి అట్టి వాహనాన్ని 10 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీన పరచుకోవడం జరిగిందని తెలిపారు. పట్టుబడిన రేషన్ బియ్యాన్ని భువనగిరి ప్రాంతానికి చెందిన వ్యాపారి భాస్కర్ గా గుర్తించామన్నారు. ప్రభుత్వం పేద ప్రజల కోసం ఉచితంగా రేషన్ బియ్యాన్ని కొందరు అక్రమంగా ఈ విధంగా వ్యాపారం చేస్తున్నారన్నారు. ఈ పట్టుబడిన బియ్యాన్ని సివిల్‌సప్లయ్ అధికారులు వచ్చి పరిశీలించిన తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. ఉచితంగా ప్రభుత్వం ఇచ్చే రేషన్ బియ్యం పేద ప్రజలకే చెందాలని పేర్కొంటూ లబ్ధిదారులు ఎవరైనా వ్యాపారస్తులకు అమ్మిన కొనుగోలు చేసిన చట్టపరంగా చర్యలు తీసుఉంటామని తహసిల్దార్ శ్రీనివాస్ హెచ్చరించారు. .

## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

-బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి



బీమా చెక్కును అందజేస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

**గజ్వేల్ టౌన్, డిసెంబరు 8 (ప్రభాతవార్త):** బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటుందని, కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా తాము అందుబాటులో ఉంటామని బిఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. గజ్వేల్ పట్టణంలోని 10వ వార్డుకు చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త చిక్కుడు కిరణ్‌కుమార్ గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ సహకారంతో బిఆర్ఎస్ పార్టీ నుండి మంజూరైన రూ.2 లక్షల ప్రమాద బీమా రూ.2 లక్షల చెక్కును ఆదివారం బాధిత కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలో దాదాపు 97,500 సభ్యత్వాలు కలిగి ఉన్న పార్టీ బిఆర్ఎస్ పార్టీ అన్నారు. ఇప్పటి వరకు 380 మంది కార్యకర్తల కుటుంబాలకు రూ.7.60 కోట్ల ప్రమాద బీమా డబ్బులు అందజేసినట్లు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో అధికారం మనదే అని, మళ్ళీ కెసిఆర్ ముఖ్యమంత్రి అవుతారని, కార్యకర్తలు ధైర్యంగా ఉండాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలను అడ్డుకుంటూ పథకాలు అమలు చేసేలా ప్రశ్నిస్తూ ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, వైస్ చైర్మన్ జకియొద్దీన్, ఏఎంసి మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, రాష్ట్ర నాయకుడు విరాసత్‌అలీ, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి, నాయకులు ఆకుల దేవేందర్, గుంటుకు రాజు, బాబా షేర్‌అలీ, ఉమర్, అహ్మద్, పాల రమేష్‌గౌడ్ పాల్గొన్నారు.

## గర్భిణీ మహిళలకు సీమంతం



గర్భిణీ మహిళకు సీమంతం చేస్తున్న అంగన్వాడీ టీచర్ నాగరాణి

**-గ్రజ్వేల్, డిసెంబరు 8 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 5వ వార్డు అంగన్వాడీ కేంద్రంలో ప్రజా పాలన విజయోత్సవాల కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలకు సీమంతం కార్యక్రమం నిర్వహించారు. అలాగే చిన్నారులకు అన్నప్రాసన చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ నాగరాణి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులు ప్రతిరోజు పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సిహెచ్ఓ, ఆశ వర్కర్, అంగన్వాడీ ఆయా లావణ్య పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవితను కలిసిన కొమ్ము నవీన్‌కుమార్



ఎమ్మెల్సీ కవితతో కొమ్ము నవీన్‌కుమార్

**ములుగు, డిసెంబరు 8 (ప్రభాతవార్త):** తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను గజ్వేల్ నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జ్ కొమ్ము నవీన్‌కుమార్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏరనపడి ఏడాది కాలం పూర్తయ్యింది కానీ ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీలను అమలు చేయకుండా అడుగడుగునా ప్రజలను ఇబ్బంది పెడుతుందన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజల మైండ్ డైవర్ట్ చేస్తున్నారని, హైడ్రా, కొడంగల్‌లో ఫార్మా కంపెనీ అని ప్రతి విషయంలోనూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు బిఆర్ఎస్ పార్టీ వెనకడుగు వేయదని, ప్రజల పక్షాన బిఆర్ఎస్ పార్టీ పనిచేస్తుందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ బలోపేతం కోసం కృషి చేస్తా



యక్ష బాజ్మీన్‌ను సన్మానిస్తున్న తూంకుంట ఆంక్షరెడ్డి

**గజ్వేల్, డిసెంబరు 8 (ప్రభాతవార్త):** యువజన కాంగ్రెస్ బలోపేతం కోసం తనవంతు కృషి చేస్తానని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యక్ష బాజ్మీన్ పేర్కొన్నారు. స్థానిక విలేకరులతో మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పోటీపడి ఉమ్మడి సిద్దిపేట జిల్లాలో భారీ విజయం సాధించినట్లు తెలిపారు. తనపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన యువతకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు తూంకుంట ఆంక్షరెడ్డిని కలువగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన యక్ష బాజ్మీన్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు.

## రెచ్చిపోతున్న కేబుల్ దొంగలు



స్టార్టర్ డబ్బాలో ని విద్యుత్ పరికరాలను చోరీచేసిన దృశ్యం

**శివ్వంపేట, డిసెంబరు 8 ( ప్రభాతవార్త )** రైతులు ఎంతో కష్ట పడి మోటార్లు స్టార్టర్లు డబ్బాలు ఏర్పాటు చేసుకొని వరి సాగు చేస్తుంటే గుర్తుతెలియని వ్యక్తులు అర్ధరాత్రి స్టార్టర్ డబ్బాల, కేబులు దొంగలు రెచ్చిపోతున్నారు. శనివారం రాత్రి మండల కేంద్రమైన శివ్వంపేటలో బోరుబావుల నుండి గుర్తు తెలియని వ్యక్తులు స్టార్టర్ డబ్బాలు, కేబుల్ విద్యుత్ పరికరాలను ఎత్తుకెళ్లారు. తరచుగా స్టార్టర్ డబ్బాలు, కేబుల చోరీ కావడంతో రైతులు ఎంతో ఇబ్బంది పడుతున్నారు. చోరీ కావడంతో రైతులు మోటార్లు నడవక ఆందోళన వ్యక్తం చేశారు.

## నూతన ముదిరాజ్ సంఘం ఏర్పాటు

**శివ్వంపేట, డిసెంబరు8 (ప్రభాతవార్త) :** మండలంలోని గంగాయపల్లి గ్రామంలో నూతన ముదిరాజ్ సంఘం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి బిక్షపతి ముదిరాజ్ సమక్షంలో గంగయ్య పల్లి నూతన ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా నాగరాజును ఏకగ్రీవ తీర్మానం తోని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి బిక్షపతి ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజులందరూ సమన్వయంతో కలిసికట్టుగా ఉంటూ రాజ్యాధికారాన్ని చేపట్టే ముదిరాజుల అందరూ ముందుకు సాగాలని ప్రతి ముదిరాజ్ బిడ్డ తమ ఆలోచనలకు పదును పెట్టి ముందుకెళ్లే విధంగా పనిచేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ముద్దగల లక్ష్మీ నరసయ్య ముదిరాజ్. సలహాదారులు పోల్దాస్ వెంకటస్వామి ముదిరాజ్, గంగాయపల్లి గ్రామ కమిటీ సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహానికి పుస్తెమెట్టెలు బహుకరణ



అప్ పుస్తె మట్టెలు అందజేస్తున్న నాయకులు

**శివ్వంపేట, డిసెంబరు 8 ప్రభాతవార్త:** శివ్వంపేట మండలంలోని రత్నాపూర్ గ్రామానికి చెందిన బొగ్గుల లక్ష్మి స్వర్గీయ బొగ్గుల వేణు దంపతుల కూతురు వైష్ణవి వివాహానికి ఆదివారం మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా తన సొంత నిధులతో పుస్తె మెట్టెలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదింటి ఆడపిల్లల పెండ్లిలకు తన వంతు తప్పకుండా అందిస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బొగ్గుల యాదగిరి, కుమ్మరి శంకర్, అశోక్ కుమార్, దొడ్లే ఆంజనేయులు, చిక్కుడు బాలేష్, చాకలి రాములు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఘట్‌కేసర్ పట్టణ బంద్‌కు జెఎసి పిలుపు

**ఘట్‌కేసర్, డిసెంబర్ 8, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో నిర్మిస్తున్న వంతెన పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన రిలేనిరాహారదీక్షకు మద్దతుగా సోమవారం బంద్ పాటించాలని జేఏసీ కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. ఘట్‌కేసర్‌లో ఆదివారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా గత 15 సంవత్సరాలుగా ఆర్‌ఓబీ పూర్తి చేయడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. వంతెన కోసం అనేక సార్లు, ఆందోళనలు, ధర్నాలు నిర్వహించామని పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చేసి వంతెనను అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తూ గత 8 రోజులుగా అన్ని వర్గాల ప్రజలు రిలేనిరాహారదీక్షలు చేస్తున్నారని తెలిపారు. దీనికి మద్దతుగా సర్కార్‌పై ఒత్తిడి తెచ్చే ందుకు ఘట్‌కేసర్ పట్టణంలోని వ్యాపార కేంద్రాలు, పాఠశాలలు బంద్ చేయాలని పిలుపు నిచ్చారని వ్యాపారస్తులు, పాఠశాలల యాజమాన్యాలు సహకరించి మూసి ఉంచాలని ఆయన విజ్ఞప్తి చేశారు..నేడు

**ప్రేవేటు పాఠశాలలు బంద్..**

ఆర్‌ఓబీ పూర్తి కోసం జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు ఘట్‌కేసర్‌లోని అన్ని ప్రైవేటు పాఠశాలలు సోమవారం బంద్ పాటిస్తున్నాయని తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు దర్గ జితేందర్‌రెడ్డి తెలిపారు.

## నర్సాపూర్ నుండి బాలానగర్‌కు అదనంగా బస్సులు నడపండి



నర్సాపూర్ ఆర్టీసి బస్టాండ్‌లో హైద్రాబాద్ బస్సు కోసం గంటల తరబడి వేచి చూస్తున్న ప్రయాణీకులు

**నర్సాపూర్ డిసెంబరు 8. ప్రభాతవార్త.:** నర్సాపూర్ ఆర్టీసీ బస్ డిపో నుండి ప్రతి రోజు నర్సాపూర్ నుండి బాలానగర్ కు లేదా గండి మైసమ్మ వరకు అదనంగా ఆఈర్టసీ బస్సులు నడపాలని ప్రయాణికులు కోరుతున్నారు. ఈ సందర్భంగా నర్సాపూర్ బస్టాండ్ లో వేచి ఉన్న ప్రయాణికులు మాట్లాడుతూ గజ్వేల్ సంగారెడ్డి పటాన్చెరు పట్టణాలకు పది నిమిషాలకు ఒక బస్సు నడుపుతున్నారు అయితే హైదరాబాద్, సికింద్రాబాద్ పట్టణాలకు గంట నుండి రెండు గంటల వరకు ఒక బస్సు నడుపుతున్నారని వారు ఆరోపించారు. దీంతో ప్రయాణికులు హైదరాబాద్ కు వెళ్లాలంటే అనేక అవస్థలు పడుతూ వెళుతున్నారని వాపోయారు. దీంతో హైదరాబాద్ కు వెళ్లే బస్సుల్లో ప్రయాణికులు కిక్కిరిసిపోయి అనేక అవస్థలు పడుతున్నారన్నారు. ఈ మేరకు నర్సాపూర్ ఆర్టీసీ బస్ డిపో మేనేజర్ స్పందించి ప్రయాణికుల అవస్థలు గమనించి హైదరాబాద్ కు గాని సికింద్రాబాద్ కు గాని అదనంగా ఆర్టిసి బస్సులు వేయాలని అంతేగాక కనీసం బాలానగర్, గండి మైసమ్మ వరకైనా ఆర్టీసీ బస్సులు అదనంగా నడపాలని ప్రయాణికులు కోరుతున్నారు. ఇప్పటికైనా హైదరాబాద్ కు వెళ్లే ప్రయాణికుల అవస్థలు గమనించి ఆర్టీసీ డిపో మేనేజర్ హైదరాబాద్ కు బాలానగర్ కు ఆర్టీసీ బస్సులు అదనంగా వేసి ప్రయాణికులకు ప్రయాణసౌకర్యం కల్పించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## నత్నాయిపల్లిలో తాగునీటికి ఇబ్బందులు

**నర్సాపూర్ డిసెంబర్ 8. ప్రభాతవార్త:** నర్సాపూర్ మండల పరిధిలోని నత్నాయపల్లి గ్రామంలో గత పది రోజులు గా తాగునీటికి గ్రామస్తులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామంలో మిషన్ భగీరథ తాగునీరు సరఫరా కాకపోవడం, గ్రామంలోనున్న వాటర్ ట్యాంక్‌ల బోర్‌మోటార్‌లు కాలి పోవడంతో గ్రామంలో ఈ దుస్థితి నెలకొంది. మా గ్రామానికి మిషన్ భగీరథ నీళ్ల సరఫరా చేయాలని సంబంధిత మిషన్ భగీరథ అధికారులకు వినతి చేసినా పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రైవేట్ వ్యక్తుల ఇంటి వద్ద గల బోర్ వద్ద తాగునీటి కోసం మహిళలు బారులు తీరి ఇబ్బందులు పడుతూ నీటిని తెచ్చుకుంటున్నారు. గత పది రోజులుగా గ్రామస్తులు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్న పట్టించుకునే వారే కరువయ్యారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు నత్నాయపల్లి గ్రామానికి సరఫరా అవుతున్న మిషన్ భగీరథ నీటిని సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకొని మా గ్రామస్తులకు తాగునీటి సౌకర్యం కల్పించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ



**నర్సాపూర్ డిసెంబరు 8. ప్రభాతవార్త.** నర్సాపూర్ పట్టణంలోని నర్సాపూర్ హైదరాబాద్ ప్రధాన రహదారి పక్కనగల శ్రీ అయ్యప్ప దేవాలయంలో ఆదివారం నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ గురుస్వామి. అయ్యప్పస్వాముల ఆధ్వర్యంలో అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో మున్సిఫల్ చైర్మన్ అశోక్‌గౌడ్ గురుస్వామి, పాపగారి పెద్ద రమేష్‌గౌడ్ గురు స్వాముల తో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, బిజెపి రాష్ట్ర నాయకులు వాల్దాస్ మల్లేష్‌గౌడ్, అయ్యప్ప స్వామి దేవాగౌడ్ తదితర అయ్యప్ప స్వాములు నియమ నిష్ఠలతో భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి మెట్ల పూజ నిర్వహించి, అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమాన్ని అంగరంగ వైభవోపేతంగా నిర్వహించారు. అనంతరం ఈ ఆలయ ప్రాంగణం అంతా అయ్యప్ప శరణు ఘోషతో భజన పాటలతో మారు మ్రోగింది. ఈ మేరకు ఈ మహాపడి పూజ బాగంగా నిర్వహించిన భజన కార్యక్రమంలో అయ్యప్ప స్వామి పై పాడిన భజన పాటలు పలువురిని ఎంతగానో అలరించాయి. ఈ మేరకు నర్సాపూర్ పట్టణంలో అంగరంగ వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం ఘనంగా జరిగింది.

## అనాధ యువతి వివాహానికి ఆర్థిక సహాయం



**గజ్వేల్, డిసెంబరు 8 (ప్రభాతవార్త):** గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామానికి చెందిన ఆందోలు అలేఖ్య అనే యువతి వివాహానికి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మాయిచిన్న వయసులోనే తల్లిదండ్రులు అనారోగ్యంతో మరణించడం జరిగిందని, వారిది నిరుపేద కుటుంబం కావడంతో వివాహ ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకుడు మద్ది రాజిరెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ చాడ శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్‌గౌడ్, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు అహ్మద్, గ్రామ పార్టీ అధ్యక్షుడు నిజామొద్దీన్, నాయకులు రామాగౌడ్, బుచ్చిరెడ్డి, రాములుగౌడ్, అయ్యాలం, బాలయ్య, రాజు, రమేష్, కిష్టారెడ్డి, గోపాల్‌రెడ్డి, నాంపల్లి పాల్గొన్నారు.

## నిరాహారదీక్షకు ఎమ్మెల్యే సంఘీభావం

**ఘట్‌కేసర్, డిసెంబర్ 8, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో రైల్వేవంతెన పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన రిలేనిరాహారదీక్షలు ఆదివారంతో 8వ రోజుకు చేరుకున్నాయి. జేఏసీ ఆధ్వర్యంలో నిత్యం పలువురు నాయకులు వచ్చి దీక్షలో కూర్చుని నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి వచ్చి దీక్షా శిభిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. మంగు రాధిక, విష్ణుప్రియ, సుభాషిణి, రమాదేవి, మాధవి, మమతశర్మ, ఆశలు దీక్షలో కూర్చున్నారు. తాను మంత్రిగా ఉన్నప్పుడు వంతెన పూర్తి చేయించేందుకు శాయశక్తులా కృషి చేశామని మల్లారెడ్డి తెలిపారు. నిధుల సమస్య ఉంటే సీఎం కేసీఆర్‌తో చర్చించి నిధులు కూడా మంజూరు చేయించామని కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే అతన్ని రద్దు చేసి సత్తిరెడ్డికి కాంట్రాక్ట్ ఇచ్చామని ఆయన తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న గేటు సమస్య పరిష్కారానికి అన్ని వర్గాల నుంచి మద్దతు లభిస్తుందన్నారు. బిజెపి అధ్యక్షులు విప్పర్ల హనుమాన్, సొసైటీ మాజీ చైర్మన్ సార శ్రీనివాస్‌గౌడ్, నాయకులు బచ్చు ప్రమోద్‌గుప్త, అల్లు కమలాకర్, సాలే వ్రు కిరణ్, నగేశ్‌గుప్త, రొడ్డ యాదగిరి, పల్లె విజయ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లవాగు నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే

-గంగమ్మ తల్లికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



నల్లవాగు నుంచి నీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**సిర్గాపూర్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** మండల పరిధిలోని నల్లవాగు ప్రాజెక్టు నుంచి కుడి ఎడుమ కాలువల పరిధిలోని 4వేల ఎకరాలకు ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సాగునీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ నల్లవాగు ప్రాజెక్టు అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, మరొకొన్ని ఎకరాకలు సాగు నీరు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. నల్లవాగు ప్రాజెక్టు మత్స్య అభివృద్ధికి, సెక్టార్ పథకం ద్వార 100 శాతం రాయితీపై చేప పిల్లలను కొన్ని రోజుల క్రితమే ప్రాజెక్టులో వదిలినట్లు గుర్తు చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం దశాబ్ద కాలంలో నల్లవాగు ప్రాజెక్టు గురించి పట్టించుకున్న పాపాన పోలేదని విచారం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో యాదవ్‌రెడ్డి, గుండునరేందర్, గుండుమోహన్, బండారి సాయిలు, శ్యామ్ ముదిరాజ్, జితేందర్‌రెడ్డి, సంగమేశ్వర్‌రెడ్డి, మల్కొడ్డి తుకారాం, వీరచారి, లక్ష్మయ్య, జైరాజ్, మోహన్‌రెడ్డి, రాజేందర్ పాటిల్, ఈగ మొగులయ్య, జ్ఞానేశ్వర్ పాటిల్, మధు, నరసగౌడ్, గైనీ హనుమంతు, భూమ్‌గొండ, రమేష్, నారాయణ, దేవదాస్, పండరి, కృష్ణ, తేజరావు, మాసన్‌పల్లి కృష్ణ, హన్మండ్లు కురుమ, రామకిషన్, ఇరిగేషన్ శాఖ డీఈఈ పవన్ కుమార్ పాల్గొన్నారు.

### మధుముదిరాజ్‌ను కలిసిన అయ్యప్పస్వాములు

**సిర్గాపూర్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన సిర్గాపూర్‌కు చెందిన అయ్యప్పస్వాములు ఆదివారం పటాన్‌చెరు నియోజకవర్గం నేత నీలం మధు ముదిరాజ్‌ను కలుసుకున్నారు. సిర్గాపూర్ పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్పస్వామి ఆలయ నిర్మాణం పనులపై అయ్యప్ప స్వాములు నీలం మధుతో చర్చించారు. ఆలయంలో ప్రతిష్టించే అయ్యప్పస్వామి విగ్రహాన్ని అందించేందుకు నీలం మధు ముదిరాజ్ ముందకు వచ్చారని గురుస్వామి సంజీవ్‌పాటిల్, కిరణ్‌పాటిల్ స్వాములు తెలిపారు. ఆలయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో హజరై స్వామి వారి అశీస్సులు అందుకుంటానని తమ ఆహ్వానం మేరకు నీలం మధు ముదిరాజ్ తెలిపారన్నారు.

### రోడ్డు ప్రమాదంలో ఇద్దరు కానిస్టేబుళ్ల మృతి

తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు

**సిద్దిపేట రూరల్, డిసెంబరు 8, ప్రభాతవార్త :** సిద్దిపేటకు చెందిన ఇద్దరు పోలీసుకానిస్టేబుళ్ల పరందాములు(పెద్దకోడూరు), వెంకటేశ్వర్లు(గాడిచెర్లపల్లి) రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం పట్ల మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ఆదివారం తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసి సంతాపాన్ని తెలియజేశారు. ఇద్దరు కానిస్టేబుళ్లు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం చాలా బాధకరమని ఆవేదన వ్యక్తం చేశారు. సిద్దిపేటలో జరిగిన హాఫ్ మారతాన్ యువకుల్లో ఎంతో చైతన్యం తెచ్చారని... ఉచిత కానిస్టేబుల్ కోచింగ్ ఇతర సామాజిక సేవల్లో వారు అందించిన సేవలను కొనియాడారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని తెలిపారు.

### భక్తులతో కిటకిట లాడిన ఏడుపాయల



అమ్మవారి దర్శనానికి బారులు తీరిన భక్తులు

**పాపన్నపేట, డిసెంబరు 8, ప్రభాతవార్త:** పవత్ర పుణ్యక్షేత్రం ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయం ఆదివారం భక్తులతో కిటకిట లాడింది. ఆయా ప్రాంతాల నుంచి ఆలయానికి చేరుకున్న భక్తులతో ఆలయ పరిసరాలను కిటకిటలాడాయి. ఆలయానికి చేరుకున్న భక్తులు తమ మొక్కుబడిలో భాగంగా అమ్మవారికి తలనీలాలు సమర్పించి మంజీర పాయల్లో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారికి బోనాలు సమర్పించి ఒడి బియ్యం నింపి కుంకుమార్చన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు అమ్మవారి దర్శనానికి ఇబ్బందులు కల్గకుండా ఆలయ సిబ్బంది రవి కుమార్, సుర్య శ్రీనివాస్, మదుసూదన్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, తోట నర్సింహులు, వరుణాచారి, భత్తిని రాజు తదితరులు తగు ఏర్పాట్లు చేశారు. ఆలయానికి చేరుకున్న భక్తులు ఆలయ అర్చకులు శంకర శర్మ, పార్థివ శర్మ, మురళిధర్, రాజశేఖర్‌లు వేదమంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ పరిసరాల్లో ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో సిబ్బంది నిఘా ఏర్పాటు చేశారు. నారాయణ, కళాయి వెంకటేశం, చాకలి బేతయ్య, మంగలి నారాయణ, కురుమ శంకరయ్య, చాకలి అశోక్ పాల్గొన్నారు.

జెఎస్ఎం పి-2: విజ్ఞాన విహార యాత్రకు బయలెక్కిన విద్యార్థులు

### విజ్ఞాన విహార యాత్రకు జీర్లపల్లి జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు




**ఝరాసంగం, డిసెంబరు 8, ప్రభాతవార్త:** మండల పరిధిలోని జీర్లపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆదివారం ఉపాధ్యాయులతో కలసి విజ్ఞాన విహార యాత్రకు తరలివెళ్లినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. విహార యాత్రలో భాగంగా విద్యార్థులను హైద్రాబాద్‌కు తీసుపోతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు వినోదంతో పాటు విజ్ఞానం అందించేందుకు ఇలాంటి వివాహర యాత్ర అవసరమని గుర్తు చేశారు. విహార యాత్రలతో విద్యార్థుల్లో విజ్ఞానం పెరుగుతుందని, వినోదంతో ఆరోగ్యం వారి వారి ఆదీనంలో ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయలక్ష్మి, అడివప్ప, శ్రీనివాస్, మురళీమోహన, యాదయ్య, రాజు, శ్యామల, సిఆర్‌పి చిరంజీవి, విద్యార్థులు ఉన్నారు.

### నేడు గజ్వేల్‌లో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

**గజ్వేల్, డిసెంబరు 8 (ప్రభాతవార్త):** గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సా రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం సోనియాగాంధీ జన్మదిన వేడుకలను నిర్వహించడం జరుగుతుందని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్‌లు తెలిపారు. ఉదయం 9 గంటలకు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో హమాలీ కార్మికులకు బట్టల పంపిణీ, 10 గంటలకు కోల అభిరాం గార్డెన్‌లో ఇందిరమ్మ కమిటీ సభ్యులకు సన్మానం, 11 గంటలకు జన్మదిన కేక్ కటింగ్, అన్నదానం, 12.30 గంటలకు నూతనంగా ఎన్నికైన యువజన కాంగ్రెస్ కమిటీ సభ్యులకు సన్మాన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు.

## తెలంగాణ తల్లి విగ్రహంపై బిఆర్ఎస్ రాద్ధాంతం మానుకోవాలి

**అభివృద్ధికి కాంగ్రెస్ సర్కారు కట్టుబడి ఉంది పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు : అత్తు**



1 విలేకరులతో మాట్లాడుతున్న పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అత్తు

**సిద్దిపేట రూరల్, డిసెంబరు 8, ప్రభాతవార్త** : బిఆర్ఎస్ నాయకులుకాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద నామ్ చేయడమే పనిగాపెట్టుకున్నారని అలా ంటి చిల్లరరాజకీయాలుమానుకోవాలని సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి. ఇమామ్(అత్తు) సూచించారు. జిల్లా కేంద్రంలో ఆయన ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పదేండ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ నాయకులకు ఎనాడుప్రజలకుమంచి చేయ లన్న ఆలోచన రాలేదన్నారు. బిఆర్ఎస్ పదేండ్లలో చేయని పనులను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన యేడాది కాలంలోనే చేసి చూపిస్తుందన్నారు. సిద్దిపేట నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మంత్రులు పొన్నం ప్రభాకర్‌గౌడ్, దామోదర రాజనరసింహ, జిల్లా ఇంచార్జి మంత్రి కొండా సురేఖల చేతుల మీదుగా త్వరలోనే అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకు స్థాపనలుచేయడం జరుగుతుందన్నారు. నిజమైనతెలంగాణతల్లి విగ్రహాన్ని సిఎం రేవంత్ రెడ్డి ఏర్పాటు చేయిస్తే పని గట్టుకొని బిఆర్ఎస్ నాయకులు తప్పుడు ఆరోపణలు, విమర్శలు చేస్తున్నారని మండి పడ్డారు. తెలంగాణ తల్లివిగ్రహ ఏర్పాటుపై బిఆర్ఎస్ నాయకలు రాద్ధాంతం మాను కోవాలన్నారు. పోలీసు రాజ్యం నడుస్తుందని అంటున్న బిఆర్ఎస్ నాయకులు అనాడు ప్రస్తుత సిఎం రేవంత్‌రెడ్డిని బెడ్‌రూం తలుపులు పగల గొట్టి అరెస్టు చేసింది మీరు కాదా అని ప్రశ్నించారు. ప్రజలసంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న కాంగ్రెస ప్రభుత్వంపై సిఎం రేవంత్‌రెడ్డి ఆర్థం, పర్థం లేకుండా విమర్శలు ఆరోపలుచేస్తే చూస్తూ ఉరుకోమని హెచ్చరించారు. సమావేశంలో గ్యాదరి మధు, గయాజుద్దీన్, కిషన్, బాబా, నజ్జు, ఫయాజ్, అనిల్ పాల్గొన్నారు.

### కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే




కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణి చేస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**మనూర్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మనూర్‌లోని రైతు వేదికలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 32 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణి చేశారు. ఈ సదర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ మహిళల సంక్షేమ కొరకు కాంగ్రెస్ ప్రభుత్వ చేస్తున్న కృషిని వివరించారు. కార్యక్రమంలో ఆర్ఐ శంకర్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ ఖాజామైనుద్దీన్, మాజీ సర్పంచ్‌లు దిగంబర్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, నాయవాది సంగన్న, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు గంపల సిద్దారెడ్డి, మనూర్, నాగల్‌గిద్ద మండలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్‌రావు పాటిల్, సచిన్, నాయకులు బిరదర్ దత్తు, శ్రీకాంత్, దత్తుగొండ, పండరినాథ రావు, విజయ్‌కుమార్, విష్ణువర్ధన్‌రెడ్డి, సత్యనారాయణ, అమృత్, నగేష్, సాయి, నారాయణ, పండరి, మల్లేష్ పాల్గొన్నారు.

### నవోదయ పాఠశాలను మనూర్‌లోనే ఏర్పాటు చేయాలి

**మనూర్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం సంగారెడ్డి జిల్లాకు కేటాయించిన నవోదయ విద్యాలయంను మనూర్ మండలంలోనే ఏర్పాటు చేయాలని మండల విద్యావంతులు అమృత్, బిరిదర్ దత్తు, సిద్దారెడ్డి, సాయి పండరి, నగేష్‌లు ప్రభుత్వానికి వినతి చేశారు. మనూర్ మండలం మారుమూలగా ఉందని, ఈ ప్రాంతంలో ఎలాంటి పాఠశాలలు లేవని, నవోదయ పాఠశాలను మండలంలో ఏర్పాటు చేస్తే విద్యార్థులు విద్యను అందుకుని ఉన్నతులుగా ఎదిగే అవకాశం ఉంటుందన్నారు. జిల్లాలోని ఆయా మండలాల్లో ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, వివిధ ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని వారు గుర్తు చేశారు.

### చెక్కులను పంపిణి చేసిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి



కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణి చేస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**మనూర్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన సిర్గాపూర్‌లోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన 41 మంది కళ్యాణ లక్ష్మి, షీదీముబారక్ చెక్కులు, 35మంది సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్‌పట్లోళ్ల సంజీవరెడ్డి పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అర్హులందరికి సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం బిఆర్ఎస్ శ్రేణులకు పథకాలు అందచేసిందని, కాంగ్రెస్ అభిమానులు, శ్రేణులు అని తెలిస్తే పథకాలను ఆపిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు యదవరెడ్డి, కృష్ణ, తేజరావు, జమీల్, జైరాజ్, జ్ఞానేశ్వర్‌పాటిల్, మధు, భూమ్‌గొండ, రమేష్, దేవదాస్, మోహన్‌రెడ్డి, శ్యామ్ ముదిరాజ్, విఠల్, నరేందర్, జంగం రాములు, వీరచారి, లక్ష్మయ్య, కృష్ణమూర్తి, యేషప్ప, ప్రజారావు, మాణిక్, సల్మాన్‌పాల్గొన్నారు.

### న్యాయవాదిగా మాజీ ఎంపిటిసి రజిని ప్రియ

**ఝరాసంగం, డిసెంబరు 8, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఝరాసంగం తాజీ మాజీ ఎంపిటిసి సభ్యురాలు రజిని ప్రియా మాలిపాటిల్ రాష్ట్ర బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా నమోదు చేసుకున్నారు. కర్ణాటకలో బీదర్ పట్టణంలోని ఆర్వీబిడప్ లా కళాశాలలో ఎల్ఎల్‌బి పూర్తి చేశారు. న్యాయవాదిగా ప్రజలకు సేవలిందిస్తానని, ఉన్నత చదువులు చదువుకునే వారికి తన వంతు సహకారం అందిస్తానని రజిని ప్రియ పేర్కొన్నారు.

### టిఎస్ యుటిఎఫ్ మహా సభలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి




టిఎస్ యుటిఎఫ్ జిల్లా 6వ విద్యా మహాసభలో ఎమ్మెల్యేను సన్మానిస్తున్న దృశ్యం

**నారాయణఖేడ్ టౌన్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** నారాయణఖేడ్ పట్టణంలోని సాయిబాబా ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించిన సంగారెడ్డి జిల్లా 6వ విద్యా మహాసభలో ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, జహీరాబాద్ ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్, మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ నాగేశ్వరరావులు పాల్గొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా టిఎస్ యుటిఎఫ్ ఫెడరేషన్ సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### మండల వీరశైవ లింగ బలిజ కమిటి ఏర్పాటు



మండల వీరశైవ లింగ బలిజ కమిటిని సన్మానిస్తున్న దృశ్యం

**మునిపల్లి, డిసెంబరు 8, ప్రభాతవార్త:** మండల వీరశైవ లింగ బలిజ నూతన కమిటీని ఆదివారం బుదేరా ఆశ్రమంలో అధ్యక్షులు పృథ్వీరాజ్, జిల్లా గౌరవ అధ్యక్షులు మరలి ధనుంజయ, ముఖ్య సలహాదారులు భరతప్పల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. మండల కమిటి గౌరవ అధ్యక్షులుగా న్యాలకంటి వీరన్న, అధ్యక్షులుగా పట్లోళ్ల వీరన్న, ప్రధాన కార్యదర్శిగా నీలం మల్లేశం, కోశాధికారిగా తిర్లపురం మల్లన్న, ఉపాధ్యక్షులుగా కోహీర్ సతీష్, నవీన్, సంయుక్త కార్యదర్శిగా వనంపల్లి రాజయ్య, నాయికోటి నాగభూషణం, ఆర్గనైజింగ్ సెక్రటరీగా వంశీ, గౌరవ సలహాదారుగా పట్లోళ్ల శేఖర్ పోలీస్ మల్లన్నలను ఎన్నుకున్నారు. మండల యూత్ కమిటి కార్యవర్గం... మండల యూత్ కమిటి కార్యవర్గ అధ్యక్షులుగా గంగారం జ్ఞానేశ్వర్, అధ్యక్షులుగా వచ్చినారం శేఖర్, ప్రధాన కార్యదర్శిగా రాయపల్లి గోపాల్, ఉపాధ్యక్షులుగా గోడపల్లి నర్సింహులు, సంయుక్త కార్యదర్శిగా పట్లోళ్ల సుధాకర్, ఉపాధ్యక్షులుగా రమేస్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా శంకర్, సలహాదారులుగా వివప్ప గారి రమేష్‌లను ఎన్నుకున్నారు.

### రాష్ట్రానికి 7 నవోదయ విద్యాలయాలు

-బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు బలరాం

**రామచంద్రాపురం, డిసెంబరు 8, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి 7 నవోదయ విద్యాలయాలను మంజూరు చేయడం హర్షణీయమని భారతీ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు, శ్రీ బాలాజీ ఫౌండేషన్ చైర్మన్ బలరాం హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం బలరాం తన స్వగృహంలో స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల విద్యార్థులు నవోదయ విద్యాలయాలల్లో నాణ్యమైన విద్యను అందుకునే అవకాశం ఉంటుందన్నారు. జిల్లాకు నవోదయ విద్యాలయం కేటాయించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోది, అందుకు కృషి చేసిన బిజెపినాయకులకు బలరాం కృతజ్ఞతలు తెలిపారు.

### రాష్ట్రస్థాయి మెగా వధూవరుల పరిచయ వేదిక

**రామాయంపేట, డిసెంబరు 8, ప్రభాతవార్త** :రాష్ట్రస్థాయి మెగా బ్రాహ్మణ వధూవరుల 'ఉచిత' వివాహ పరిచయ వేదిక హైదరాబాద్ గ్రేటర్, టీబీఎస్ఎస్ఎస్ తెలంగాణ బ్రాహ్మణ సేవా సమాఖ్య సంయుక్త ఆధ్వర్యంలో జనవరి 26వ తేది ఆదివారం రోజున జరుగుతుందని రాష్ట్ర సంఘం అధ్యక్షుడు వెన్నంపల్లి జగన్మోహన్ శర్మ, ఉపాధ్యక్షుడు వైద్య ప్రభాకర్ శర్మ తెలిపారు. పరిచయ వేదికకు సంబంధించిన సమాచారము, అప్లికేషన్‌లు అన్ని జిల్లాల బాధ్యులకు అంజేయడం జరిగిందని వారు తెలిపారు. జిల్లాలలో ఆసక్తిగల టీబీఎస్ఎస్ఎస్ సభ్యులు తెలియజేసినట్లయితే వారి పేర్లు, ఫోన్‌నెంబర్లు కూడా కరపత్రములో ముద్రించడం జరుగుతుందన్నారు. ఈనెల 23వ తేది శనివారం లోపల నాకు గాని, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మునిపల్లె శ్రీనివాస్‌కు గాని వాట్సాప్‌లో పంపిచాలని కోరారు. కరపత్రముల, అప్లికేషన్‌లు అన్ని జిల్లాల్లో సిద్దంగా ఉన్నాయన్నారు. పరిచయ వేదిక హైదరాబాద్ నాగోల్ లోని శ్రీ శ్రీనివాస ఏసీ ఫంక్షన్ హాల్లో జరుగుతుందని వారు తెలిపారు.

## ఈనెల 17న ఇందిరా పార్కు వద్ద ధర్నా

**ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలకు పరిష్కారం చూపాలి**

**సిద్దిపేట, డిసెంబరు8 ప్రభాతవార్త ప్రతినిధి** : రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలపై కమిటీల పేరుతో కాలయాపన చేస్తూ. .సమస్యలను పరిష్కరించకుండా దాటవేస్తూ కాలం గడుపుతుందని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కోశాధికారి భాస్కర్ దేశ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని శిశుమందిర్‌లో ఆదివారం జిల్లా అధ్యక్షులు ఊడెం రఘువర్ధన్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం యేడాది పాలన ప్రజా ఉత్సవాలను నిర్వహించడంతో పాటు ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తే బాగుండేదన్నారు. ప్రజా పాలన అంటే ప్రజలలో ఉద్యోగ, ఉపాధ్యాయులు భాగస్వాములు కాదా అని ప్రశ్నించారు. కొత్త ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెబుతున్న ప్రభుత్వం ఉన్న ఉద్యోగుల సమస్యలే పరిష్కరించడం లేదన్నారు. ప్రభుత్వం వచ్చి యేడాది పూర్తి అయినా ఆర్థిక లోటు పేరుతో ఉపాధ్యాయులకు రావాల్సిన కరువు భత్యాన్ని ఇవ్వకపోవడంతో పాటు పిఆర్‌సి అమలు చేయడం లేదన్నారు. ప్రభుత్వం ఇప్పటికైన ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. ఈనెల 17న ఇందిరా పార్కు వద్ద ధర్నా నిర్వహించడం జరుగుతుందని ఉద్యోగ, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న తపస్ రాష్ట్ర కోశాధికారి భాస్కర్ దేశ్

సమావేశంలో తపస్ ప్రతినిధులు మురళి, తిరుపతి, జనార్దన్, శ్రీనాకర్‌రెడ్డి, నర్సి రెడ్డి, మహేందర్‌రెడ్డి, శివ, జిల్లా, మండల బాధ్యులు పాల్గొన్నారు.

### పుష్ప-2లో అవకాశం దక్కించుకున్న తండా వాసి

మాందాపూర్ తండాకు చెందిన శ్రీకాంత్



**చిన్నశంకరంపేట, డిసెంబరు 8, ప్రభాతవార్త:** అల్లు అర్జున్ హీరోగా నటించి సినిమా పుష్ప-2 సినిమా విడుదలై ఐదు రోజులైనప్పటికి సినిమా విజయవంతంగా ప్రదర్శింపబడుతుంది. ఇంత పెద్ద సినిమాలో అవకాశం వస్తే నటించడానికి చాలా మంది ఎదురుచూస్తుంటారు. అ అవకాశం దక్కించుకున్నాడు మండలానికి చెందిన తండా వాసి. చిన్నశంకరంపేట మండలం టి మాందాపూర్ తండాకు చెందిన ధరావత్ శ్రీకాంత్ వ్యవసాయం తప్ప బయటి ప్రపంచం తెలియని తండాకు చెందిన ధరావాత్ లక్ష్మి, సౌమ్యల కుమారుడు శ్రీకాంత్. చిన్నప్పటి నుండే సీని పరిశ్రమలో తనకంటూ ఒక పేరు, గుర్తింపు తెచ్చుకోవాలనే కోరిక బలంగా ఉండేది. బీటెక్ పూర్తి చేసిన వెంటనే డైరెక్టర్ సుకుమార్‌ను కలిసి పుష్పలో అసిసెంట్ సినిమాలో సినిమాటోగ్రఫిగా అవకాశం గురించి ప్రయత్నాలు చేశాడు. కాని అప్పుడు అవకాశాలు రాలేదు. సుకుమార్ పుష్ప-2లో అసిసెంట్ సినిమాటోగ్రఫిగా అవశాతం కల్పిచండంతో తనకంటూ ఒక పేరును సంపాదించుకొని బన్ని, సుకుమార్‌ల చేత ప్రశంసలు అందుకున్నాడు. మారుమాల పల్లెటూరు నుండి వచ్చిన తనకు సుకుమార్ అవకాశం కల్పించడం పట్ల డైరెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కొత్త వారికి సుకుమార్ అవకాశం కల్పిందం సంతోషకరమన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సినిమాలు తీసి జిల్లాకు, మండలానికి, గ్రామానికి మంచి పేరు తిసుకోస్తానని శ్రీకాంత్ తెలిపారు..

### పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలి

ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పోచయ్య




కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన కార్యదర్శి పోచయ్య

**చిన్నశంకరంపేట, డిసెంబరు 8, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పోచయ్య డిమాండ్ చేశారు. భాగ్యనగరంలో రాష్ట్ర 78వ కౌన్సిల్ సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. జీవో నంబర్ 317ను సవరిస్తూ స్థానికత ఆధారంగా డీఎస్సీ ర్యాంక్ ప్రకారం. విడుతల వారిగా వారి సొంత జిల్లాలకు పంపించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పీఆర్‌సీని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు.

### చరవాణిల అప్పగింత



చరవాణిలకు బాధితులకు అప్పగిస్తున్న ఎస్ఐ నారాయణగౌడ్

**చిన్నశంకరంపేట, డిసెంబర్ 8, ప్రభాతవార్త:** పోయినచరవాణిలను పట్టుకున్న పోలీసులు ఆదివారం నాడు బాదితులకు అప్పగించారు. ఎస్ఐ నారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. చరవాణిలను పోగోట్టుకున్న బాధితులు రవీందర్, శ్రీనివాస్, రవితేజ, బానులకు చిన్నశంకరంపేట పోలీస్ స్టేషన్‌లో వారికి అప్పగించినట్లు ఎస్ఐ తెలిపారు. చరవాణిలను పోగోట్టుకున్న వారు సీఈఐఆర్‌లో దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు చేసుకోవడం ద్వారా కచ్చితంగా తమ చరవాణిలను తిరిగి పొందవచ్చని ఎస్ఐ నారాయణగౌడ్ తెలిపారు.

### విద్యుత్ వైర్లు తగిలి పత్తి లారీకి మంటలు




విద్యుత్ తీగలకు తాకి పత్తి డిసిఎంకు మంటలు అంటుకున్న దృశ్యం

**చౌటకూరు, డిసెంబరు 8, ప్రభాతవార్త:** డిసిఎంలో పత్తిని లోడ్ చేసుకుని అమ్ముకునేందుకు వెళుతున్న క్రమంలో విద్యుత్ తీగలకు తాకి పత్తి అగ్నికి ఆహుతైన సంఘటన మండల కేంద్రమైన చౌటకూరులో ఆదివారం చోటు చేసుకుంది. అందోల్ మండలం రాంసానిపల్లి వద్ద ఏర్పాటు చేసిన సిసిఐకి పత్తిని తరలిస్తున్న క్రమంలో చౌటకూరు వద్ద ప్రమాదం చోటు చేసుకుంది. లారీకి అగ్ని ప్రమాదం చోటు చేసుకున్నట్లు గమనించిన రైతులు వెంటనే మంటలను ఆర్పే యత్నం చేసి కొంత వరకు సఫలీకృతులయ్యారు. రైతులు సహకరించకుంటే డిసిఎంలో లోడ్ చేసిన పత్తి పూర్తిగా అగ్నికి ఆహుతి ఆయ్యేదని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.

### గుండె పోటుతో పారిశుధ్య కార్మికుడి మృతి

**పాపన్నపేట, డిసెంబరు 8, ప్రభాతవార్త:** గుండె పోటుతో పారిశుద్య కార్మికుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ఆర్కెల్‌లో ఆదివారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం... ఆర్కెల్ గ్రామానికి చెందిన బేగరి యేసోబు (29) ఉదయం ఇంట్లో ఉండగా గుండె పోటు వచ్చింది. కుటుంబ సభ్యులు వెంటనే ఓ ప్రయివేటు ఆసుపత్రికి తీసుకుపోగా మార్గమద్యలోతనే యేసోబు కానరాని లోకాలకు చేరిపోయాడని ఆసుపత్రి వైద్యులు దృవీకరించారు. మృతుడికి భార్య కవిత, ఒక కుమారుడు ఉన్నాడు. అందరితో కలగోలుపుగా ఉండే పారిశుధ్య కార్మికుడు గుండె పోటులో తిరిగిరాని లోకాలకు చేరిపోవడంతో గ్రామంలో విషాద చాయలు అలుము కున్నాయి.

### అయ్యప్పస్వామి మహా పడిపూజలో బిజెపినేత గోదావరి

**రామచంద్రాపురం, డిసెంబరు8, ప్రభాతవార్త:** హైద్రాబాద్‌లోని నారాయణ గూడ కెఎంఐటి మైదానంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి కిషన్‌రెడ్డి ఆదివారం నిర్వహించిన అయ్యప్పస్వామి మహాపడిపూజ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి అంజిరెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజలు చేసి తీర్ధ ప్రసాదాలు అందుకున్నారు.

